క్లుప్తంగా

నేడు ఆలయ వార్షికోత్సవం

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని మహాదేవస్వామి ఆలయ 4వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కూరెళ్ల ఉపేందర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు గణపతిపూజ, రక్షాబంధనం, కలశాభిషేకం, మధ్యాహ్నం 1 గంటకు హోమం, పూర్ణాహుతి, సాయంత్రం 6 గంటలకు మృగశిర నక్షత్ర యుక్త సుముహూర్తాన అంగరంగా వైభవంగా స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించాలని ఆయన కోరారు.

ఆర్థికసాయం



చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన సామల జగన్నాథం శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న మార్కండేయ పద్మశాలి పరపతి సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంఘం తరపున రూ. 25 వేల సాయం అందజేశారు. పేరాల కుమారస్వామి, నాగభూషణం, నారాయణ, వెంకటయ్య, కాంతయ్య, వెంకటేశ్వర్లు, కుమారస్వామి ఉన్నారు.

కామారెడ్డిగూడెంలో..

దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడెనికి చెందిన రెడ్డిరాజుల శివమ్మ మృతి చెందింది. కాగా, పలువురు శుక్రవారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. గుండు సుధాకర్, మరిపెల్లి వెంకటేశ్వర్లు,కల్లూరి చంద్రశేఖర్,రెడ్డి రాజుల లాలయ్య, కొండయ్య,,అంజయ్య తదితరులు ఉన్నారు.

‘స్థానికం’లో ఎస్టీ రిజర్వేషన్ ద్వారా అవకాశం కల్పించాలి

జఫర్‌గఢ్: మండలంలోని కూనూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు ఎస్టీ రిజర్వేషన్ ద్వారా ఎరుకల కులానికి కేటాయించాలని ఎరుకల సంఘం నాయకుడు రాయపురం భిక్షపతి కోరారు. ఈ మేరకు ఎంపీడీఓ సుమన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

అభినందనీయం

లింగాలఘణపురం: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఉచితంగా పలకలు పంపిణీ చేయడం అభినందనీయమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హంసమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ-03 కేంద్రంలో చిన్నారులకు ఇంజ ప్రవీణ్, గట్టగల్ల సంజీవ ఆధ్వర్యంలో 15 మంది చిన్నారులకు ఉచితంగా పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హంసమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు గ్రామస్తులు సహకారం అందజేసి ఆదర్శంగా నిలిచారని అన్నారు. అంగన్‌వాడీ టీచర్ ఇందిర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక



లింగాలఘణపురం: ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా కుందారానికి చెందిన దారం అశోక్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జీడికల్‌లో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ప్రమోద్‌కుమార్ ఆదేశాలతో ఎన్నికల అధికారి గన్ను నర్సింహులు పర్యవేక్షణలో జరిగిన ఎన్నికల్లో దారం అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అశోక్‌ను ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో రవీందర్, ఆంజనేయులు, సోమేశ్వర్, వెంకన్న, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ నర్సింహులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

దేవరుప్పుల: సీఎం సహాయనిధితో నిరుపేదలకు భరోసా లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భూక్య యాదన్న అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మగడ్డ తండాకు చెందిన కూనుసోత్ కిషన్ నడువలేని స్థితిలో నిమ్స్‌లో చేరగా ఎమ్మెల్యే యశస్వినిరెడి, పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.3 లక్షల ఎల్‌ఓసీని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు తుక్య , పంగ ఐలయ్య, యూత్ అధ్యక్షులు మూఢ సోమన్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్‌ఫిల్మ్ అవార్డుకు శ్రీధర్‌గౌడ్ ఎంపిక

దేవరుప్పుల: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న అంబాల శ్రీధర్‌గౌడ్ ఉత్తమ మెసేజ్ షార్ట్‌ఫిల్మ్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో సామిత్ మీడియా, మోర్ఫ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారం అందుకోనున్నారు.

వరి పంటకు తెగుళ్ల బెడద

- మొగి పురుగు ఉధృతి
- మందులు పిచికారీ చేసినా కానరాని ప్రయోజనం



తెగుళ్లు సోకిన వరి పైరు

రఘునాథపల్లి: యాసంగి వరి సాగు వేసిన అన్నదాతలకు ఆదిలోనే తెగుళ్లు ఆశించడంతో ఆందోళన చెందుతున్నారు. వరి నాట్లేసిన వెంటనే మొగి, వేరు పురుగు సోకడంతో వేసిన నాట్లు వేసినట్టే ఉన్నాయి. తెగుళ్ల నియంత్రణకు రసాయన మందులను వినియోగించినప్పటికీ ప్రయోజనం లేక పోవడంతో రైతులు ఏమి చేయాలో పాలుపోక నిస్సహాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. మండలంలో ఈ రబీలో 18,210 ఎకరాల్లో వరి సాగు చేశారు. వరి పంట సాగుకు ఇప్పటికే ఎకరాకు రూ.25 వేల ఖర్చయిందని వాపోతున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో మొగిపురుగు సోకడంతో రైతులు రెండు, మూడు పర్యాయాలు క్రిమిసంహారక మందులను పిచికారీ చేయాల్సి వస్తోంది. ఆకులు జాజు వర్ణంలోకి మారి పైరు ఎండిపోతోంది. నాటు దశలోనే మొగి పురుగు ఉధృతి పెరగడంతో కుదుర్లు నలుపు రంగులోకి మారి బియ్యం గింజ పరిమాణంలో లార్వా వ్యాపిస్తోంది. ఒకే సారి తెగుళ్లు ఆశించి నష్టాన్ని కలిగిస్తున్నాయి. తెగుళ్ల కారణంగా వాటి నివారణకు అదనంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తోందని. దిగుబడి కూడా తగ్గిపోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల సూచనలు పాటించాలి



వరి పైరులో ఆశించిన తెగుళ్ల నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి. కాండం తొలిచే పురుగు మూలంగా మొగి చనిపోతుంది. కంకి దశలోనూ తెల్ల కంకులు వస్తాయి. దీని నివారణకు ఎకరాకు 4 కేజీల గుళికలు, 60 మి.లీ. క్లోరంత్రానిలిప్రోల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఎరుపు రంగు రోగం నివారణకు సూడోమోనస్ 1 కేజీ పిచికారీ లేదా పీఎస్‌డీ 2 కేజీలు చల్లుకోవాలి.

- కాకి శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి

ఎల్లమ్మ తల్లి విగ్రహావిష్కరణ



రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహం

స్టేషన్ ఘన్‌పూర్: స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీలో రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం తోపాటు కాలనీ సిల్వర్ జూబ్లీ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపణ కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభం కాగా, శుక్రవారం రేణుకా ఎల్లమ్మ కల్యాణం, బోనాలను వేద మంత్రాలు, డప్పు చప్పుళ్లతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు నిష్ఠతో మొక్కులు సమర్పించి భక్తితో పూజలు చేశారు.

ధర్నాను విజయవంతం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మోకు కనకారెడ్డి



మాట్లాడుతున్న కనకారెడ్డి

జనగామ రూరల్: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు అన్యాయం చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చెయ్యాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో రాపర్తి రాజు అధ్యక్షతన ప్రజాసంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, మహిళా సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, సవరించి నిధులు కేటాయించాలన్నారు. సుంచు విజేందర్ , ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, జోగు ప్రకాశ్, ఉపేందర్, వెంకట మల్లయ్య, ధర్మభిక్షం, సందీప్ కుమార్, సుమ, ఇంజ ఎల్లయ్య, ఆనందం పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై పీఎస్‌లో ఫిర్యాదు



పీఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న రెడ్డి జేఏసీ నాయకులు

జనగామ: హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన సభలో రెడ్డి సామాజిక వర్గాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై చట్టపరమైన చర్య తీసుకోవాలని రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు చాడ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ పీఎస్‌లో ఎస్సై రాజేశ్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ హోదాలో అన్ని సమాజిక వర్గాలను సమానంగా చూడాల్సిన మల్లన్న.. రెడ్డి సామాజిక వర్గంపై అసభ్య పదజాలాన్ని ఉపయోగించడం సరికాదన్నారు. 103వ రాజ్యాంగ సవరణ ద్వారా అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, సుప్రీం కోర్టుకు విరుద్ధంగా దానిని రద్దు చేయాలని మాట్లాడడం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందన్నారు. రెడ్డి సామాజిక వర్గంపై అసభ్య పదజాలంతో మాట్లాడిన మల్లన్నపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

సీజేఐటీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు



నియామక పత్రాలు అందుకున్న విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి తదితరులు

జనగామ: జనగామ మండలం యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం డైరెక్టర్ డి.విజయపాల్‌రెడ్డి ఆధ్వర్యాన పలు కంపెనీలు క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. లుకాస్ టీవీఎస్-టీవీ కొయిల్ ప్లాంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రతినిధులు 93 మంది బీటెక్ ఫైనలియర్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు టెక్నికల్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, టెలిఫోనిక్ హెచ్ఆర్ పరీక్ష నిర్వహించి డాక్యుమెంట్ల వెరిఫికేషన్ చేపట్టారు. 25 మంది విద్యార్థులకు ప్రొడక్షన్ ట్రెయినీ ద్వారా రూ.2లక్షల నుంచి రూ.3లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు విజయపాల్‌రెడ్డి తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేకర్‌రెడ్డి విద్యార్థులకు నియామక పత్రాలు అందజేసి అభినందించారు. లుకాస్ టీవీఎస్ మేనేజర్ అరుణ్, అధ్యాపకులు అషేర్, నీలిమ పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలి

నర్మెట: మండలంలోని వెల్దండ గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామ గణేష్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేష్ కోరారు. ఈ మేరకు శుక్రవారం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీఓకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో చాలా సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్, సురేష్, శ్రీనివాస్, మల్లేశం, భాస్కర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న మల్లారెడ్డి

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్ సిద్ధేశ్వరాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి కోరారు. శుక్రవారం ఆలయ ఆవరణలో పాలకమండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈఓ చిందం వంశీ, ప్రధాన పూజారి ఓం నమశివాయ, డైరెక్టర్లు నిమ్మ కర్ణాకర్‌రెడ్డి, బాలభాస్కర్, తిరుపతిరెడ్డి, రాములు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి అభిమన్‌గాంధీ ఆమరణ దీక్ష



అభిమన్‌గాంధీ

కొడకండ్ల: స్థానిక సంస్థల ఎన్నికల్లో సెక్షన్ 21(3) 1995 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొలగించాలనే డిమాండ్‌తో కొడకండ్ల మండలం గిర్నితండాలోని తన నివాసంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి ఆమరణ నిరాహార దీక్షను చేపడుతున్నట్లు జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ అభిమన్‌గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారికి ఇద్దరికి మించి పిల్లలు ఉండకూడదనే నిబంధనను ప్రభుత్వం తొలగించి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారు కూడా పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో రాజకీయాలకు అతీతంగా ఈ దీక్షను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. 29 ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఈ జీఓను రద్దు చేసినందున తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా నిర్ణయం తీసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా తాను చేపడుతున్న దీక్షకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

అరూరి రమేశ్‌కు ఎమ్మెల్యేల పరామర్శ



వెంకటమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు నాగరాజు, రాజేందర్‌రెడ్డి తదితరులు

జఫర్‌గఢ్: ఇటీవల మాతృవియోగం పొందిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు అరూరి రమేశ్‌ను ఉప్పుగల్లులో వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేశ్ తల్లి వెంకటమ్మ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరితో పాటు పరామర్శించిన వారిలో వరంగల్ రెడ్‌క్రాస్ మాజీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకన్న, గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీం మసూద్, రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, తిరుపతిరెడ్డి, కేశవరెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



శ్రావణి, గౌతమి



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ థామస్ తదితరులు



గణేశ్



రాజేశ్

కొడకండ్ల: మొండ్రాయి ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం అశోక్‌రెడ్డి, పీడీ బండారి సైదులు శుక్రవారం తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి షాట్‌పుట్‌లో వి.శ్రావణి, లాంగ్ జంప్‌లో ఎస్.గౌతమి ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికై నట్లు వారు చెప్పారు. ఈ నెల 18,19వ తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

సేయింట్ మేరీస్ పాఠశాల నుంచి ఇద్దరు..

జనగామ రూరల్: అథ్లెటిక్స్ జిల్లా అసోషియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల ధర్మకంచలోని మినీ స్టేడియం నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో పట్టణంలోని హైదారాబాద్ రోడ్ సేయింట్ మేరిస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ థామస్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోటీల్లో లాంగ్‌జంప్, రన్నింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన జి.ప్రసాద్, ఈ.శశికాంత్‌లను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని అన్నారు. పీఈటీ గుణవర్ధన్, రాజు, నరసింహ, హేమలత, రాజశేఖర్, వెంకటేష్, పీఆర్ఓ రంగరాజు ప్రసాద్, విజయపాల్‌రెడ్డి, రాజిరెడ్డి ఉన్నారు.

పల్లగుట్ట పాఠశాల నుంచి ఒకరు

చిల్పూరు: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కలకోటి గణేశ్ ఎంపికైనట్లు హెచ్‌ఎం కేతిడి నరసింహారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ దేవ్‌సింగ్ తెలిపారు. కాగా శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థిని చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి 200 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్‌లో గణేశ్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు తిమ్మంపేట క్రీడాకారుడు..

జఫర్‌గఢ్: తిమ్మంపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి పులిగిల్ల రాజేశ్ రాష్ట్ర స్థాయి 11వ సీనియర్ (పురుషుల) సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరక్టర్, కోచ్ కొండ రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జనగాలోని క్రిస్టస్ కళాశాల మైదానంలో జరిగిన జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ సీనియర్ పురుషుల విభాగంలో రాజేష్ ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడన్నారు. రాజేశ్ ప్రస్తుతం హనుమకొండలోని కేడీసీలో డిగ్రీ చదువుతున్నాడని తెలిపారు. కాగా, ఈ నెల 8, 9 తేదీల్లో వరంగల్ బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడన్నారు. కాగా, రాష్ట్ర స్థాయికి ఎంపికైన రాజేశ్‌ను క్రీడాదాత చాడ ప్రవీణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రెటరీ భగత్, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న దాతలు

నర్మెట: మండల కేంద్రంలోని కాశీవిశ్వనాథ ఆలయ అభివృద్ధికి పలువురు విరాళాలను అందించినట్లు ఆలయ చైర్మన్ గంగం నర్సింహారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఏలకొండ సునీత, రవి దంపతులు రూ. 51 వేలు, దేవులపల్లి కళావతి, రాంరెడ్డి రూ. 20 వేలు, ఉప్పుగళ్ల శ్రీహరి అండ్ సన్స్ రూ. 20 వేలు, నాయీబ్రాహ్మణ సంఘం రూ. 10 వేలు, సలేంద్ర యాదగిరి రూ. 5వేలను అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆంజనేయులు, శ్రీధర్, గణేష్, బాలయ్య, తిరుపతి, అశోక్, కృష్ణంరాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో చెరువులు నింపాలి

బచ్చన్నపేట: మండలంలోని చెరువులు, కుంటలను గోదావరి జలాలలో నింపి అన్నదాతలను ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండీ ఫిరోజ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలు రాకపోతే వరి నాట్లు ఎండిపోయి రైతులు పెట్టిన పెట్టుబడి రాక నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికై నా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు గోదావరి జలాలను ఈ ప్రాంతానికి తరలించాలని అన్నారు. శివరాత్రి రాజనర్సు, ఆజామ్, నాయకులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీరందించాలి

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల: యాసంగిలో రైతులకు ఇబ్బందులు లేకుండా సాగు నీరందించాలని అధికారులను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని లక్ష్మక్కపల్లి వద్ద కెనాల్ పనులను, కొడకండ్లలో రిజర్వాయర్‌ను ఎమ్మెల్యే పరిశీలించి నర్సింగాపురం, రంగాపురం గ్రామాలకు చెందిన రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అధికారులు సమర్ధవంతంగా పనిచేస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, మండల నాయకులు టీటీటీజీజీ ఉన్నారు.

పశు వైద్యశిబిరం



రైతులకు మందులు అందజేస్తున్న అనేష్

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తపల్లెలో శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి మూడిక అనేష్ మాట్లాడుతూ పశువులకు లింగనిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయిస్తే ఆడ దూడలు మాత్రమే పుడతాయన్నారు. శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరంలో పశువులకు చికిత్స నిర్వహించి రైతులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో ఫయాజ్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ రాజేశ్వర్‌రావు, గోపాల మిత్రలు ఆయాస్, రజాక్, జగ్గుమల్, నాగరాజు, పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



విద్యార్థులతో ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి తదితరులు

జనగామ రూరల్ : విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సన్ మారియా హైస్కూల్‌లో స్కూల్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. పాఠశాల డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, నీరజారెడ్డి, , టెన్నిస్‌రెడ్డి, జోసఫ్ సుధీర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

జనగామ రూరల్: స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని క్లస్టర్ ఇన్‌చార్జ్, కౌన్సిలర్ జుకంటి శ్రీశైలం అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని శామీర్‌పేట, వడ్లకొండ గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీబలోపేతానికి కృషి చేయాలన్నారు. క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు నీలా యాదగిరి, గుర్రం నాగరాజు, యేనగందుల కృష్ణ, దండు ఉపేందర్, అరుణ్, బొల్లం ఉదయ్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

బచ్చన్నపేట: మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుని సత్తా చాటాలని రైతు బంధు సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. మండలంలోని తమ్మడపల్లి, చిన్నరామన్‌చర్ల గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ప్రేమలతారెడ్డి, రాంప్రసాద్, అనిత, నర్సింగ్, సందీప్ పాల్గొన్నారు.